# దీపావళి కార్డు

**కె. శాంత**

"అక్కా, అక్కా," అని పిలుపు. ఆ అపరాత్రిలో తలుపు తీసేను. సూర్యం, నాకు పినతండ్రి కొడుకు. ఆయన రెక మెండేషనుమీదనే మెహతా కంపెనీలో గుమాస్తాగా వున్నాడు. కంగారు మొహంమీద గంతులువేస్తూనే వుంది. కారణం అడిగేను. "బావ రానట్టుంది" అన్నాడు నిరుత్సాహంగా యిల్లు కలయజూస్తూ.

"లేదోయి, యేంకావాలి?" అని అడిగేను సానుభూతితో.

"రేపు దీపావళి అక్కా!"

"అవును సమయానికి వచ్చేవు. రేపూ ఎల్లుండీ ఇక్కడే."

"సరే లే అక్కా కాని—"

దీపావళిట అంచేత వాళ్ళ యజమానికి ఒక అశీస్సు కార్డు పంపాలని ఊరంతా వెదికినా దొరక లేదట.

"గ్రీటింగ్సుకూడదు" అని గవర్నమెంటు రూల్సు అతనికి జ్ఞాపకంచేసేను.

ఐనా కూడా మామూలుకన్నా ద్విగుణీకృతోత్సాహంతో జరిగిపోతున్నాయి, కాబట్టి గత్యంతరం లేదన్నాడు సూర్యం.

చిన్న ఉద్యోగులకే "గ్రీటింగ్సు" తంతుగొప్ప బాధే. ఏళ్ళతరబడిగా యీ సాంప్రదాయం దాటుకుపోయి వుండడంచేత, ఎవరూ అతిక్రమించక పోతున్నారు. ఇచ్చేవారికి పుచ్చుకునేవారికీ జాతిమత అభిప్రాయ భేదాలున్నా కూడా యిదియే "కానుకలుగా" జరుపబడుతూనే వుంది. అట్లాంటిక్ మహాసముద్రం అద్దరినిద్దరినిండి రూజువెల్టు చర్చిలు క్రొత్త సంవత్సరంలో "మీకంటే" మీకు అన్ని మంచిని పంచిపెట్టుకుంటారు. హిమాలయ పర్వత శిఖరాలనుంచి లామాగారు ఇటలీలోని పోపుగారికి యిదే సందేశం యిస్తాడు. ఇంతెందుకు? హిందుస్థాన్, ఏకస్థాన్ అంటే కాదు పాకీస్థాన్ అనే గాంధీ జిన్నాగారలు "ఇడిముబారకులు" యిప్పుడిప్పుడే జరిగించుకున్నారు. ఆయనకీ చిన్నప్పుడీ పిచ్చివుండి ప్రతిఫలంకానరాక మానుకున్నారీ మధ్యనే. అనవసరం అని సూర్యానికి బోధచేసేను.

"యజమాని దీపావళి యీ విధంగావుండాలని ఆశీర్వదించడానికి నీకు తాహతులేదోయి" అని సూచించేను.

"మామూలు అంతే అదీగాక అతడు ఉత్తర దేశీయుడు. కాబట్టి కార్డుద్వారా అతని ఎమోషన్‌ను కదలించితే నాకు ప్రమోషన్ అవుతుంది, మిగిలిన ఆఫీసు గుమాస్తాల కిది తట్టలేదు. ఒక్క సంవత్సరాది చాలనుకున్నారు. యిప్పుడే పోస్టు చేస్తే తెల్లారేసరికి నా అశీస్సు అందుతుందీతనికి" అన్నాడు సూర్యం.

"ఉండదు కాని బావ పెట్టిలో చూడు" అన్నాను తుదకు.

సూర్యం ఆదుర్దాతోగాలించి "అక్కా దొరికింది" అసలు దీపావళీ కార్డే ఎంత అదృష్టం అని అరచేడు ఆనందంతో "దీపావళి యభినందనలు" అని పైన అక్షరాలు నగిషీ చిత్రంవుంది, ఆ కార్డు మీద గబాగబా కవరులోపెట్టి, పోస్టు పాకుస్లో వేసి సూర్యం వచ్చేసేడు.

◆ ◆ ◆

దీపావళి నాడు సూర్య అతిచాలాకీగావున్నాడు. పిండివంటలపై ప్రీతిజూపేడు. పిల్లలకీ బిస్కత్తులు కొన్నాడు.

అందరినీ ఆరుగంట్ల సినిమాకుకూడా తీసికెళ్లేడు.

మరునాడు మా యింట్లోనే భోంచేసి ఆఫీసుకెళ్ళేడు సూర్యం. "వెళ్ళగానే యజమాని నిన్ను పిలుస్తాడు. శుభ వర్తమానం సాయంత్రం చెప్పాలి సుమా" అని చెప్పి సూర్యాన్ని సాగనంపేను.

◆ ◆ ◆

"వెళ్ళగానే పిలిపించేడక్కా" అన్నాడు సాయంకాలం యింటికి వచ్చిన సూర్యం విసుగుతో కుర్చీలో కూర్చుని.

"సంతోషించాడా?"

"ఆ"

"ప్రమోషన్?"

"ప్రమోషను కాదు కాని—"కమోషను" చూపించేడు" అని అన్నాడు సూర్యం. "పెళ్లయిందా, బ్రహ్మచారివా? అని అడిగే డక్కా— కోపంతో నన్ను చూడగనే రెండో రకం అని చెప్పేను. "నీ సంగతి బాగులేదు. మీ బావని ఓ మాటు కలుసుకోమని చెప్పు" అన్నాడు. నిజంగా కోపం వచ్చింది కార్డు పంపించినా"అని విలపించేడు సూర్యం. నాకూ జాలేసింది.

ఆయనవచ్చేరు. దిగాలుపడిన మమ్మ జూసి దిగ్భ్రమజెంది కారణం అడిగేరు.అంతా చెప్పేను. "నా కాయితాల ప్రభావం నాకు తెలుసు. చెప్పకుండా చేసినందుకు మంచి శాస్తి అయింది" అని ఆయన పకపకా నవ్వేరు.

నాకు కోపం వచ్చింది. "మా వాళ్ళంటే..." అని మొదలుపెట్టేను.

"చాలా తెలివితేట లున్నవారే. అగ్రగణ్యుడు మీ తమ్ముడు. ఆ కార్డులో ఏముందో తెలుసా?"

"గ్రీటింగ్సు అన్నాను.

"పైన, లోపల?"

లోపల "విరహం భరించడం ఎలాగ? ప్రపంచంలో అన్నిచోట్లా వెల్తురే. దూరాన్ని నన్ను తలచి నవ్వవూ? నా హృదయాగారంలో ఆ కాంతి ప్రవేశించి చీకటి పోగొట్టుతుంది" యిది దానిలోని సందేశం.

మంచి రసికుడవే బావా?" అని ఆయన నవ్వేరు. సూర్యం తలవంచు కొన్నాడు. శరీరం జలదరించింది నాకు. "మీ రెండుకా కార్డు" అని పోలీసోద్యోగిలా అనుమానించుతూ దబాయించేను.

"చిత్తం తమరు క్రిందటి దీపావళికి అక్కడే వుంటానని ఆనాటికి యిక్కడికి వచ్చేరు. జ్ఞాపకం వుందా?" అన్నా రాయన ధీమాగా.

తమ్ముడితోపాటు నేనూ తలవంచుకొన్నాను.

"ఫరవా లేదు మెహతాను నేను కలుసుకొని కార్డు సాదంటానులే'' అన్నా రాయన.

వంచిన తల లిద్దరం యెత్తేం.




రీటా

తలవెండ్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెండ్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండి రీటాయే వాడుడు.

రీటా హిందూదేశమంతటా దొరకును. వెల సీసా 15 అణాలు.